డిజిటల్ లెర్నింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

డిఇవో వెంకటేశ్వర్లు

చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:
తరగతి గదుల్లో ఉపాధ్యాయులు డిజిటల్ లెర్నింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై మూడు రోజుల పాటు ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌గల 37 పాఠశాలల నుంచి 120 మంది ఉపాధ్యా యులు శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిజిటల్ టూల్స్ వినియోగం ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎంఈఓ బాలయ్య అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో నోడల్ అధికారి లింబాజీ, సీఎంఓ వెంకటేశం, డీఆర్పీలు అరవింద్, రాజు, మేరీ హెలెన్, నాగరాజు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని కమలాపూర్ గ్రామ శివారు చెరువులో గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను నారాయణఖేడ్ కలెక్టర్ ఉమాహారతి శనివారం పరిశీలించారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు పరిసర గ్రామాల నుంచి వినాయకులను నిమజ్జనానికి కమలపూర్ చెరువకు తరిలించనుండటంతో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట ఎస్ఐ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమా హారతి

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

లక్ష క్యూసెక్కుల నీరు సింగూరు ప్రాజెక్టుకు చేరే అవకాశం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని లాతూర్, కర్ణాటకలోని సాయిగాం నుంచి భారీ వర్షాలు వరద నీరు సుమారు లక్ష క్యూసెక్కులు సింగూరు ప్రాజెక్టుకు చేరుతున్నందున సింగూర్ నుండి లక్ష క్యూసెక్కుల నీరు మంజీరా కు విడుదల చేయాల్సి ఉన్నందున మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. పెద్ద ఎత్తున వరద నీరు చేరడం వల్ల వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఎవరూ కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా అధికారుల అప్రమత్తం చేయాలని పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు.

సింగూరు ప్రాజెక్టు 7 గేట్ల ఎత్తివేత

-ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 76321 క్యూసెక్కులు

సింగూరు ప్రాజెక్టు దృశ్యం

పుల్‌కల్, ఆగస్టు 30, ప్రభాతవార్త: సింగూరు ప్రాజెక్టులోకి ఎగుడ ప్రాంతాల నుంచి భారీ వరద నీరు వస్తోంది. మంజీర నదిపై కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండిపోవడంతో ఆ వరద నీటిని దిగువకు వదులుతుండటంతో సింగూరు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో,అవుట్ ఫ్లో 76321 క్యూసెక్కుల నీరు నమోదయింది. వరద ప్రభావం ఒక్క సారిగా పోటెత్తడంతో నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తమయి 5,6,78.9.10.11.15 నంబరు గల క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువన ఉన్న మంజీర జలాశాయానికి వదులు తున్నారు. వరద ప్రభావం అంతకంతకు పెరుగుతుండటంతో ఎప్పటికి అప్పుడు గేట్లను ఎత్తుకూ నీటిని వదులుతున్నారు. జల విద్యుత్ ఉత్పత్తి గేటు ద్వార 1732 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు.

మంజీర బ్యాక్ వాటర్‌లో నీట మునిగిన పంటలు...

మంజీర నది తీర ప్రాంత గ్రామాలైన పోచారం, పుల్‌కల్, మిన్‌పూర్, కోడూర్, ఇసోజిపేట, గొంగ్లూరు, గంగోజిపేట, చక్రియాల, శివంపేట్, వెండికోల్, లింగంపల్లి, కోర్పోల్, సరాఫ్‌పల్లి,చౌటకూరు గ్రామాల శివారులో రైతులు సాగు చేసుకుంటున్న వరి, పత్తి, కంది, పెసర, మినుము, చెరుకు పంటలు నీట మునిగాయి. సింగూరు, మంజీర రిజర్వాయర్లు గేట్ల ఎత్తడంతో పుల్‌కల్, చకౌటకూరు మండలాల మీదుగా ప్రవహించే మంజీర నది ఉధృతంగా ఉరకలేస్తోంది.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాటు చేయాలి

-ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

నారింజ ప్రాజెక్టును సందర్శించిన ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని కొత్తూర్‌లో నారింజ ప్రాజెక్టును మాజీ మంత్రి చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ శెట్కార్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానిని ఆయా ప్రాంతాల నుంచి వచ్చే వినాయకుల ఊరేగింపుకు రోడ్లు సక్రమంగా ఉండేలా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి శ్రీనివాస్‌రెడ్డి, హనుంతరావు పాటిల్, మక్సుద్ ఆహ్మద్, పినరసింహారెడ్డి, కండెం నర్సింలు, శుక్లవర్ధన్‌రెడ్డి, నరేష్‌గౌడ్, ఎంఇ ఖాజా మియా, షాకీర్ అలీ, వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శెట్టిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

వెల్దుర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త: మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ పోలీస్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్లాసుల పద్ధతిని వీడాలని, అందరూ కలిసఉండాలని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి సమస్యలు ఉన్న తమకు దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్. పోలీస్ సిబ్బంది. గ్రామస్తులు కొమ్ము శేకులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎస్‌జిఎఫ్ గేమ్స్ షురూ

కొల్చారం, ఆగస్టు 30(ప్రభాతవార్త): భారి వర్షాల కారణంగా ఎస్ జి ఎఫ్ గేమ్స్ సంబంధించిన తేదీలు మార్చడం జరిగిందని కొల్చారం మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తేదిన బాలికలకు సంబంధించిన గేమ్స్ 2న,బాలురకు సంబందించిన గేమ్స్ ఉంటాయాన్నారు.సోమవారం ఉదయం 9 గంటలకు టీమ్స్ సంబందించిన ఫామ్స్ సబ్మిట్ చేయాలన్నారు. టీమ్స్ కు సంబందించిన డ్రా తీయడం జరుగుతుందన్నారు.

కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలి

హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
బార్ అసోసియేషన్, కోర్టు బెంచ్ ఆరోగ్యవంతమైన సంబంధాలతో ముందుకు సాగాలని...అప్పుడే న్యాయం అందుతుందని హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ అన్నారు. సిద్దిపేట కోర్టు భవనంలోని 3,4వ అంతస్తులో నూతనంగా నిర్మించిన సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అండ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తులు బి.విజయసేనరెడ్డి, శ్రవణ్‌కుమార్ తో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కక్షిదారులకు సత్వర న్యాయాన్ని అందించాలన్నారు. సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవన నిర్మాణానికి కృషి చేసినవారిని అభినందించారు. జస్టిస్ విజయ్‌సేన రెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం సివిల్, క్రిమినల్ కేసుల విచారణ క్లిష్టంగా ఉండేదని...ఒక న్యాయవాది కేసు విషయంలో భిన్నమైన కోణాల్లో విచారిస్తారని కానీ జడ్జి నిర్ణయం అలా ఉందని పూర్తి చట్టబద్ధంగా, చట్టంలో లక్ష్మణరేఖ దాటకుండా తీర్పును అందించాల్సి ఉంటుందన్నారు. న్యాయం కోరుతూ కోర్టులకు వచ్చే ప్రజలకు అసంపూర్తిని కల్పించకూడదన్నారు. సిద్దిపేట జిల్లా అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రతి ఒక్క న్యాయవాది సాధికారతను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. మధ్యవర్తిత్వానికి, ధనలలాసాకు దూరంగా ఉండాలని ఇరువర్గాల కక్షి దారులకు న్యాయం చేకూరేలా చూడాలన్నారు. జస్టిస్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రజాపరిపాలన అధికంగా మహిళల చేతుల్లో ఉండడం గౌరవంగా ఉందని, మహిళా న్యాయవాదులు రావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, తెలుగులోనూ అందుబాటులో ఉందన్నారు. రాజ్యాంగం చదివితే కలిగే హక్కులు, విధులు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యంలో చురుకైన పాత్ర పోషించగలరని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలను అందించిన పలువురు కోర్టు సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు. జిల్లా న్యాయమూర్తులు, కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్, సీపీ డాక్టర్ అనురాధలు అతిథులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి సాయిరమాదేవి, న్యాయమూర్తి జయప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్, జనార్దన్‌రెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలి

దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి.. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

హవేళిఘనపూర్, ఆగస్టు 30,ప్రభాతవార్త:
అకాలవర్షాలకు పంట పొలాలు నీట మునిగి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎకరాకు రూ. 25 వేల పరిహారం చెల్లించాలని,కొట్టుకపోయిన రోడ్లను, కోతకుగురైన చెరువు గాండీలను, కాల్వలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన హవెలిఘనపూర్ మండలంలోని దూప్‌సింగ్ తండా బాధితులను శనివారం పరామర్శించారు. తండాలోని ప్రతి ఇంటికి తిరుగుతూ పరిసర పరిసరప్రాంతాలను సందర్శించారు. రాజ్‌పేట గ్రామంలో వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన యాదవ్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పద్మదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ, దూప్‌సింగ్‌తండా జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో తండావాసులు సమీపంలోని గుట్టపైనే ఉన్నారని, తాగడానికి నీరు, ఆహారం లేక అలమటించారని, సహాయక చర్యలు చేయడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలు కురవడంతో బూర్గుపల్లి వద్ద రోడ్ కోతకుగురై వాడి,రాజ్‌పేట్, కొత్తపల్లి, కప్రాయిపల్లి, కప్రాయిపల్లి తండా, దూప్‌సింగ్ తండాకు రాకపోకలు నిలిచిపోయన్నారు. దూప్‌సింగ్ తండా ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మూడు కోట్లు వ్యయంతో బ్రిడ్జి మంజూరైందని చెప్పారు. బ్రిడ్జ్ వరకు టెండర్ అయిందని కాంట్రాక్టర్ 40 శాతం నిర్మాణ పనిని పూర్తిచేశాడు. అంతలో ప్రభుత్వం మారిందని, కాంట్రాక్టర్కు ఎన్ఓసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) ఇవ్వనందున బ్రిడ్జ్ పని చేయలేకపోయాడు. ఇంకా 60 శాతం పని పెండింగ్‌లో ఉన్నందున ఆ కాంట్రాక్టర్‌కు ఇప్పటివరకు పూర్తయిన పనులకు ఎన్ఓసి ఇచ్చి ఉంటే బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదని తెలిపారు. కాంట్రాక్టర్‌కు ఎన్ఓసి సర్టిఫికెట్ రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు ఏంటో అర్థం కావడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఈఎంసి, ఇరిగేషన్ అధికారులు స్పందించి కాంట్రాక్టర్‌కు ఎన్ఓసి ఇప్పించాలని,బ్రిడ్జ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి తండావాసులకు అందించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి ఉంటే ఇలాంటి విపత్తులో దూప్ సింగ్ తండా గ్రామానికి చేరుకొని ప్రజలను కాపాడే అవకాశం కోల్పోయిందని అన్నారు. ఇప్పటికైనా బ్రిడ్జ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి దూప్‌సింగ్ ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

ఆమె వెంట జడ్పీ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, హవేళిఘనా పూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు యామిరెడ్డి, సాయిలు, చిన్నగౌడ్, సాయిగౌడ్, నాయకులు సిద్దిరాంరెడ్డి, భిక్షపతిరెడ్డి, సతీష్‌రావు, బాలరాజ్, రాంచంద్రారెడ్డి, మ్యాకల సాయిలు, రవీందర్‌గౌడ్ తదిరతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

ఎన్నికలకు నాయకులు సహకరించాలి

జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా ఆయా రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి సూచించారు. శనివారం రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయిన ఎంపిడిఓ నాయకులకు పలు సూచనలు చేశారు. సెప్టెంబరు 2న గ్రామ పంచాయితీలోవార్డుల వారిగా తుది ఓటరు జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని ఎంపిడిఓ వివరించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి

అక్రమ వెంచర్లకు, కబ్జాలతో కాంగ్రెస్‌కు సంబంధం లేదు

* అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేశాం
* కాల్వల పునరుద్ధరణపై నీటి పారుదల శాఖ దృష్టి పెట్టాలి
* మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త):
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై, వెంచర్లకు,కబ్జాలకు సంబంధించి సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతికి ఫిర్యాదు చేసినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ నక్క రేగొండగౌడ్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివులు పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల ధ్వంసం, అక్రమ నిర్మాణాలలో కాంగ్రెస్ పార్టీకి గానీ, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి గానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. అక్రమాలకు పాల్పడిన నాయకులను వదిలిపెట్టి కొందరు పనిగట్టుకొని మీడియాను అడ్డం పెట్టుకొని నర్సారెడ్డిపై దుష్ప్రచారంచేస్తున్నారని ఆరోపించారు. మీకు దమ్ముంటే ప్రతాప్‌రెడ్డి చేసిన అక్రమాలపై ప్రశ్నించాలని, మీడియా సైతం వాస్తవాలు తెలుసుకొని వార్తలు పెట్టాలని సూచించారు. ప్రజ్ఞాపూర్ ఊర చెరువు సర్వే నెం.437, తూప్రాన్ రోడ్డులో 597 సర్వే నెంబర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపుపై ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని లిఖిత పూర్వకంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గజ్వేల్ జలదిగ్బంధానికి కారణంగా నిలుస్తున్న బడా నాయకులు ఎవరైనా ఉపేక్షించవద్దని, అధికారులు చేపట్టే చర్యలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. గజ్వేల్ పరిధిలో నర్సారెడ్డికి ఒక ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, ఒకవేళ ఉన్నట్లుగా నిరూపిస్తే వారికి బహుమతి ఇస్తామని స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. నియోజకవర్గం నుండి ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు లేరని, బిజెపి నాయకులకు ఎంపి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ఉండి కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో ఉండి సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలను తీసుకువచ్చి గజ్వేల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. అక్రమ కట్టడాల తొలగింపుకు ప్రభుత్వం ఉన్నతాధికారులను కలిసి అక్రమార్కులపై ఫిర్యాదుచేసి న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ వహీద్, అక్కారం యాదగిరి, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ బాల్‌రెడ్డి, నాయకులు గుంటుకు శ్రీను, గాడిపల్లి శ్రీను, జహంగీర్,పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సమీర్, అఫ్రోజ్, కొడకండ్ల బాలు, అహ్మదీపూర్ బాలు, సబ్బని నరేష్, మన్నె అరుణ్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వంటేరు నరేందర్‌రెడ్డి

రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరాచారి

ఆందోళనకు దిగిన రైతులు, నాయకులకు నచ్చజెబుతున్న పోలీసులు

అక్కన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త : రైతులకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో ఎరువుల కోసం కిసాన్ సెంటర్‌తో పాటు ఫర్టిలైజర్ దుకాణాల వద్ద చెప్పులు లైన్‌లో పెట్టి యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. ఫర్టిలైజర్ దుఖాణాల ఎదుట బైటాయించి ప్రభుత్వతీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిత్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కడం మంత్రి పని తీరుకు నిర్మనమన్నారు. రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తూ మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. అక్కన్నపేటలో యూరిగా దొరకడం లేదని హుస్నాబాద్‌కు వెళ్తే రైతులను అధికారులు, ఫర్టిలైజర్ నిర్వాహకులు చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు. రైతులకు సమాదానం చెప్పాల్సిన అధికారులే రైతులకు ఎరువులు లేవు మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురి కావడం తప్పదని హెచ్చరించారు. ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నాయకులు, రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించుకున్నారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చ మండల అధ్యక్షులు రానా నాయక్, శ్రీణులు ఉన్నారు.

ప్రధాన రహదారిపై రైతుల ధర్నా

శివ్వంపేట, ఆగస్టు 30(ప్రభాతవార్త): పిఎసిఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం బారులు తీరినా ఇవ్వకపోవడంతో రైతులు ఇండియన్ బ్యాంక్ వద్ద నర్సాపూర్ తూప్రాన్ ప్రధానరహదారిపై ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వేల రూపాయలు ఖర్చుపెట్టి కష్టపడి వరి నాట్లు వేసి సకాలంలో యూరియా దొరకకపోవడంతో రైతులను ఎంతో ఇబ్బంది పెడుతున్నారని యూరియా అందించే వరకు ధర్నా నిర్వహిస్తూనే ఉంటామని ప్రభుత్వం వెంటనే యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు. ధర్నా నిర్వహిస్తున్న రైతుల వద్దకు పోలీసులు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ధర్నాను ముగించారు.

అదృశ్యమైన వ్యక్తి కుంటలో పడి మృతి

బయటకు తీసిన రెస్క్యూ టీం .. కేసు నమోదు చేసిన పోలీసులు

చేర్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త : ఓ యువ రైతు అదృశ్యమై ప్రమాదవశాత్తు కుంటలో పడి శవమై తేలిన సంఘటన వేచరేణిలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం... వేచరేణి గ్రామానికి చెందిన సాయిబాబు(31) శుక్రవారం ఎప్పటిలాగే వ్యవసాయ బావి దగ్గరకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెండురోజులుగా చేర్యాల, కొమురవెల్లి పోలీసులు చుట్టుపక్కల వాగు కుంటలలో వెతికినా దొరకకపోవడంతో సిద్దిపేట జిల్లాలోని రెస్క్యూటీంను రప్పించి సిబ్బంది, స్థానిక యువకుల సహాయంతో వెతకగా వ్యవసాయ బావి దారి మధ్యప్రాంతంలో పక్కనేఉన్న అబ్బాయి కుంటలో పడి మృతి చెందడంతో మృతదేహాన్ని వెలికితీశారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేర్యాల ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలున్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం...

వ్యక్తి అదృశ్యమైన సంఘటనను తెలుసుకున్న సిద్దిపేట అదనపు కలెక్టర్ అబ్దుల్ అమీద్ శనివారం సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పరిశీలించారు. మృతికిగల కారణాలు తెలుసుకుని కుటుంబానికి ప్రభుత్వం నుండి అన్ని విధాల అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆయనతో చేర్యాల తహసీల్దార్ దిలీప్‌కుమార్, సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజు,చేర్యాల ఆర్ఐ రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

ఆచూకి లభించని గల్లంతైన వ్యక్తి

చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త: మండలంలోని శివంపేట గ్రామానికి చెందిన బడంపేట మల్లాగౌడ్(45) మద్యం తాగిన మత్తులో మంజీర నదిలో శుక్రవారం దూకి గల్లంతైన వ్యక్తి ఆచూకి శనివారం వరకు దొరకలేదు. గల్లంతైన వ్యక్తి ఆచూకి కోసం రెస్క్యూ టీం గాలిస్తున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్రోన్ కెమెరాలతో గాలించినా ప్రయోజనం శ్యూనంగా మిగిలింది. వదర నీటటి ప్రవాహం తగ్గితే గల్లంతైన వ్యక్తి ఆచూకి లభించే అవకాశాలు ఉన్నాయని పుల్‌కల్ ఎస్ఐ విశ్వజన్ పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బెజ్జంకి, ఆగస్టు 30, ప్రభాతవార్త : ద్విచక్రవాహనాన్ని పంది ఢీకొట్టడంతో వాహనంపై నుంచి కింద పడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఈనెల 20న పర్శరాములు మరో వ్యక్తితో కలిసి కిరాణ సామాను కొనుగోలు నిమిత్తం ద్విచక్ర వాహనం (టిఎస్36 ఎఫ్ 3516)పై బెజ్జంకి వెళ్లగా మార్గమధ్యలో పంది వాహనాన్ని ఢీకొంది. దీంతో ఇద్దరు వాహనంపై నుంచి పడగా పర్శ రాములు తలకు తీవ్ర గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సౌజన్య కేసు నమోదు చేసుకొ

మహంకాళీ ఆలయంలో గణపతికి ప్రత్యేకపూజలు

టేక్మాల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మహంకాళీ ఆలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని విఘ్నేశ్వరుని వద్ద టేక్మాల్ మాజీ సర్పంచ్ నాయికోటి సుప్రజభాస్కర్ దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రజలు ఆయురారోగ్యంగా సుఖసంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ గణనాథుడిని కోరుకున్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పూజారి సుధీర్‌శర్మ, ఆలయపూజారి బోయినీ బాలయ్య, సుబేదర్ సురేష్, శ్రీమహంకాళీ గణేష్ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామప్రజలున్నారు.

వినాయకులను దర్శించుకున్న ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని నియోజకవర్గంలో కొలువుదీరిన గణనాథులను బిఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్, తులసివనం కాలనీ, తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని విద్యుత్‌నగర్, రామచంద్రాపురం ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయకులను ఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో ఆదర్శ్‌రెడ్డి పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేయడంతో పాటు ప్రసాదాన్ని స్వీకరించారు.

నేడు 40వ ఉర్సు షరీఫ్ దర్గా ఉత్సవాలు

ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన హజ్రత్ సూఫిషా దర్గా దృశ్యం

మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ఈ నెల 31వ తారీఖున మండలపరిధిలోని రాయిపల్లిలోని హజ్రత్ సూఫిషా మొహమ్మద్ రౌషన్‌అలి దర్గా 40వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫిషా మొహమ్మద్ రౌషన్ అలి ఒక ప్రకటనలో తెలిపారు. దర్గా ఉత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 1న రాయిపల్లి, ముదిమాణిక్యం, ఎక్మాల్, పెద్దరెడ్డిపేట, తాడ్మానూర్, ఆత్మకూర్, ఎల్లోయి, గంగ్లుర్, ఇటిక్యాల్, బాదల్‌గావ్, ఝరాసంగం, కొడకల్, మెదక్, జహీరాబాద్, ధనవార్, అన్నసాగర్ గ్రామాల నుంచి దర్గా వరకు గంధములు ఊరేగింపుతో తీసుకువస్తారన్నారు. దర్గా వద్ద ఆయా గ్రామాల వారు దీపారాధన చేస్తారన్నారు. దర్గాకు చేరుకున్న భక్తులకు సెప్టెంబరు 2న తీర్థప్రసాదాలు అందచేస్తామన్నారు.

విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయం

వరదనీటిలో విద్యుత్ వైర్లను పునరుద్ధరిస్తున్న అధికారులు

నిజాంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

భారీ వర్షాల కారణంగా రామాయంపేట నుంచి నిజాంపేట వెళ్లే మార్గంలో కోనాపూర్ బ్రిడ్జి వద్ద 33కెవి విద్యుత్‌స్తంభం విరిగిపోవడంతో ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈమేరకు విద్యుత్ అధికారులు నీటిప్రవాహాన్ని లెక్కచేయకుండా ప్రాణాలకుతెగించి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈధైర్యసాహసాలను ప్రదర్శించిన ఎఎల్ఎంలు దేవుని రాజేష్, శశాంక్‌లను ఎడిఈ, ఎఈ గణేష్ అభినందించారు. వారికృషితో గ్రామాలకు కరెంట్‌ను పునరుద్ధరించడం జరిగింది.

ముంపుకు గురైన పంటల పరిశీలన

నీట మునిగిన వంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

పావన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

పావన్నపేటమండలంలో ముంపుకుగురైన పంటలను ఆరెవల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో శనివారం పరిశీలించినట్లు ఏడిఏ విజయనిర్మల, వ్యవసాయాధికారి నాగమాధురి తెలిపారు. ఇటీవల కురిసిన భారీవర్షాలతో, మంజీర తీరంలోని పలుప్రాంతాల్లో పంటలుమునిగాయని అన్నారు. తమ సిబ్బందితో కలసి, ఆయాగ్రామాల్లో నష్టపోయిన పంటల వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ముంపుకు గురియై నీరు నిల్వ ఉన్న పొలాల్లో తగు జాగ్రతలు పాటించాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఏఇఓలు జనార్ధన్, అభిలాష్, ఆసిఫ్, రైతులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై అఖిలపక్షం సమావేశం

సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

సదాశివపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండల ప్రజాపరిషత్ సదాశివపేట కార్యాలయములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడమైనది. ఈసమావేశంలో గ్రామపంచాయతీ ఎన్నికలు 2025కు సంబంధించిన ఓటర్లజాబితా, పోలింగ్‌కేంద్రాల జాబితా గురించి చర్చించడమైనది. ఈసమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మి మాట్లాడుతూ ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే సూచించాలని కోరినారు. ఈసమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిద్ధన్న, ఆదిత్య, ప్రవీణ్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

వినాయకుని దర్శించుకున్న ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన వెల్దుర్తిలోని జ్యోతియోజనసంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి దర్శనంచేసుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం అందించాలి

-ర్యాంకుల కోసం బట్టీ చదువులు మానేయాలి
-యుఎస్ఎఫ్ఐ గైడ్ మాడిశెట్టి అరుణ్‌కుమార్

గజ్వేల్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ర్యాంకుల కోసం బట్టీ చదువులు మానేసి విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం అందించాలని యుఎస్ఎఫ్ఐ గైడ్ మాడిశెట్టి అరుణ్‌కుమార్ ఆరోపించారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రథమ మహాసభల సందర్భంగా గజ్వేల్ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు గుడికందుల రవి అధ్యక్షతన సుమారు 600మంది విద్యార్థులతో భారీర్యాలీ నిర్వహించి పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బహిరంగ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాడిశెట్టి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలలో అవలంబిస్తున్న 12గంటల విద్యాబోధనపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎఐసిటియు రాష్ట్ర కార్యదర్శి నార్ల చంద్రశేఖర్, ఎఐకెఎస్ రైతుసంఘం జాతీయకార్యదర్శి మోర్తాల చందర్రావు మాట్లాడుతూ పేద విద్యార్థులను తల్లిదండ్రులు చదివించే పరిస్థితి లేకుండా ఈరాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్‌ను ఈసంవత్సరం నుండి నేరుగా విద్యార్థులఖాతాల్లో వేస్తామనడంతో యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకునే దుస్థితి ఏర్పడుతుందన్నారు. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధులు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని నెలకొల్పుతామని గతప్రభుత్వాలు హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ నిలబెట్టుకునే పరిస్థితి కనబడటంలేదని అన్నారు. తక్షణమే సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్‌ను తొలగించి సాధారణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా నడిపిస్తే అందులో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు కట్టే భారం తగ్గుతుందన్నారు. అలాగే ప్రభుత్వ యూనివర్సిటీని నెలకొల్పితే సిద్దిపేట ఒక స్టడీ హబ్‌గా మారేపరిస్థితి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, జిల్లా నాయకులు హేమంత్, వసంత్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అల్గోల్ రోడ్డుకు ఆర్‌అండ్‌బి మరమ్మతులు షురూ

అల్గోల్ రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న ఆర్‌అండ్‌బి అధికారులు

జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న అల్గోల్ బైపాస్ రోడ్డుకు శనివారం ఆర్‌అండ్‌బి అధికారులు మరమ్మతు పనులు ప్రారంభించారు. అల్గోల్‌చౌరస్తా నుంచి అల్లానా కర్మాగారంమీదుగా ఉన్న పాడైన ప్రధానరహదారిని శుక్రవారం సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి పరిశీలించిన విషయం పాఠకులకు విదితమే. పాడైనరోడ్డుకు వెంటనే మరమ్మతుపనులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి ఎస్‌సితో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి ఆదేశించడంతో స్పందించిన అధికారి శనివారం రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు మరమ్మతులకు సహకరించిన చైర్మన్ గిరిధర్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తవల్లి బ్రిడ్జి అప్రోచ్‌రోడ్డు బాగు చేయించండి

-ఆర్‌అండ్ అధికారి వికాస్‌రాజ్‌తో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

పావన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మెదక్ బొడ్మట్పల్లి రోడ్డుపై అనంతునివాగు బ్రిడ్జికి ఇరుప్రక్కల శిథిలమైన రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరుచేయాలని కోరుతూ ఆర్‌అండ్‌బి ముఖ్య అధికారి వికాస్‌రాజ్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి తెలిపారు. పావన్నపేట మండలం కొత్తపల్లి వద్ద ఉన్న ఈ బ్రిడ్జికి ఇరుప్రక్కల రోడ్డు పూర్తిగా శిథిలమయ్యిందని చెప్పారు. రోడ్డు గుండా ప్రతిరోజు సుమారు 500వాహనాలు తిరుగుతాయని అన్నారు. అందువల్ల వెంటనే రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరుచేయాలని కోరినట్లు తెలిపారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

పెద్దశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీవర్షాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని శనివారం మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీవర్షానికి మండల పరిధిలో ఆయా గ్రామాలలో కూలిన ఇళ్లకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. భారీ వర్షానికి చెడిపోయిన రహదారులు, కల్వర్టులకు మరమ్మతులు కూడా చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాలకు నష్టపోయిన వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు సుధాకర్, భూషణం, రాజమళ్ళ సాయిలు, కృష్ణ, అనిల్, రాజు, సాయిలు ఆయా గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట నుండి చల్మెడ తాత్కాలికంగా రవాణా సదుపాయం

వంతెనను తాత్కాలింగా మరమ్మతులు చేస్తున్న దృశ్యం

నిజాంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

గత మూడురోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాలకు నిజాంపేట్ నుండి చల్మెడకి వెళ్ళే లోలెవెల్ వంతెన వరదధాటికి కృంగిపోయి ఉన్నందున తాత్కాలికంగా ద్విచక్రవాహనాలకు, మనుషుల రాకపోకలకు అనుగుణంగా మండలపరిషత్ అభివృద్ధి అధికారి (చల్మెడ గ్రామ ప్రత్యేకాధికారి) రాజిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఏఈ శరత్‌పవన్ సమక్షంలో శనివారం జెసిబి ద్వారా మరమతులు చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి నిజాంపేట మండల ఇంచార్జి ఎంపిఓ వెంకట నరసింహరెడ్డి, నిజాంపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వెంకటగౌడ్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బొమ్మెన మల్లేశం, మాజీ ఎంపిటిసి నంద్యాల బాలరెడ్డి, మాజీ ఆలయకమిటీ చైర్మన్ ఆకుల మహేష్, బొమ్మన శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

యూరియా కోసం రైతుల రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న రైతులు

కొల్చారం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కొల్చారం మండల పరిధిలోని రంగంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 8రోజులుగా యూరియా సరఫరా కావడం లేదు అంటూ శనివారం రంగంపేట పరిసరాల గ్రామల రైతులు రోడ్డుపై బైఠాయించారు. యూరియా కావాలని అధికారులను కోరినా స్పందించడం లేదని వెంటనే యూరియా సరఫరా చేయాలని రంగంపేటలోని మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. డిసిఎంఎస్ వైస్ చైర్మన్ రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్‌కుమార్ రేపటివరకు రెండు లారీల యూరియా అందించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు నచ్చ చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

నార్సింగి శంకరపేట రోడ్డు మరమ్మతులు

పావన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

పావన్నపేట శంకరంపేట రోడ్డుకు ఆర్‌అండ్‌బి అధికారులు శనివారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు మంగళవారం నార్సింగి శివారులో కల్వర్టువద్ద పెద్దగొయ్యి ఏర్పడింది. దీంతో నార్సింగి నుండి ఆవలివైపు వెళ్లేందుకు మట్టిపోసి గుంతను పూడ్చేశారు.

నార్సింగి సరే.. కొత్తవల్లి రోడ్డు సంగతేంటి?

నార్సింగి రోడ్డుకు మరమ్మతులుచేసిన అధికారులు కొత్తపల్లిరోడ్డును ఎందుకు పట్టించుకోవడం లేదని మండల బిజెపి అధ్యక్షులు సంతోష్‌చారి ప్రశ్నించారు. కొత్తపల్లి అనంతునివాగుకు ఇరుప్రక్కల రోడ్డు దెబ్బతిని యేళ్లుగడుస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రతిరోజు వందలాది వాహనాలు తిరిగే ప్రాముఖ్యతగల రోడ్డును విస్మరించడం తగదని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌చేశారు.

అనంతసాగర్‌ని సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

-అనంతసాగర్‌లో పంటలను పరిశీలించిన
తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం సంగుపేట్ శాస్త్రవేత్తలు

కొండాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం సంగుపేట్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో పసుపు,వరి,ప్రత్తి,అల్లం,కంది పంటలను, బొప్పాయితోటను పరిశిలించడం జరిగింది. ప్రధానంగా పసుపులో చీడపీడల, తెగుళ్ళ యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పసుపుపంటలో వేరుపురుగు గాయ లక్షణాలు గమనించడం జరిగింది. నివారణకు కార్బోఫ్యూరాన్ 3బి గుళికలు ఎకరాకు 6కిలోలు వాడి నివారించవచ్చు అని తెలిపారు, అనంతరం వరిలో కాండం తొలుచుపురుగు ఉధృతి ఎక్కువగా గమనించడం జరిగింది. నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును లీటర్‌నీటికి 2గ్రా. కలిపి పిచికారి చేయాలని అన్నారు. పసుపు పంటలో విత్తిన పంట మొలిచిన తర్వాత మొక్కలపై ఎగదోసే పద్ధతి (ఎర్తింగ్ అప్) వల్ల నీరు, గాలి బాగా అంది, పెరిగిన దుంపను సూర్యరశ్మి నుండి కాపాడటం వల్ల మార్కెట్లో మంచి నాణ్యత కలిగి మంచి రేటు లభించును అని తెలపడం జరిగింది. ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగుల గాయ లక్షణాలు, యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగింది. కందిపంటలో ఎరువుల యాజమాన్యం, శనగ పచ్చ పురుగు నివారణచర్యలు రైతులకు తెలియజేశారు. బొప్పాయితోటలో అక్కడక్కడ రింగ్‌స్పాట్ వైరస్‌లక్షణాలు గమనించడం జరిగింది. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ లీటర్‌నీటికి కలిపి పిచికారి చేయాలి అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞానకేంద్రం (సంగుపేట్ శాస్త్రవేత్తలు డా.నిర్మల, డా.అరుణ, రాహుల్‌విశ్వకర్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్‌రాజ్, రవి, యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్, గ్రామరైతులు ఆయాజ్,వహీద్‌మియా,మస్తాన్‌అలీ, ప్రకాశం,అమినోద్దీన్, రాములు పాల్గొన్నారు.

అనంతసాగర్‌లో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

జోరు తగ్గని మంజీర...

రాజగోపురంలో పూజలందుకుంటున్న దుర్గమ్మ

పావన్నపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మంజీర జోరు తగ్గలేదు. 16రోజులుగా ప్రవాహం కొనసాగుతుంది. శనివారం సింగూరు నుండి విడుదల చేసిన 61,500 క్యూసెక్కుల నీరు ఘనపురం ఆనకట్టపై నుండి పొంగి ప్రవహిస్తుంది. దీంతో వనదుర్గమ్మ ఆలయం జలదిగ్బంధనంలో కొనసాగుతుంది. రాజగోపురంలోనే అమ్మవారికి భక్తులు పూజలు చేస్తున్నారు. భక్తులు మంజీరానదివైపు వెళ్ళకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

మంజీరా పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలి

కొల్చారం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కొల్చారం మండలపరిధిలోని మంజీరానదీపరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. ఈసందర్భంగా శనివారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి మాట్లాడుతూ సింగూర్ నుండి పెద్ద ఎత్తున వరదనీరు చేరడంవల్ల వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని మంజీరాపరీవాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఎవరూ కూడా ఆప్రాంతాలకు వెళ్లకూడదని ముఖ్యంగా పశువుల కాపరులు, జాలర్లు చేపలవేటకు వెళ్ళవద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు సహకరించాలని అన్నారు.

అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడి ఎన్నిక

జోగిపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

జోగిపేట అయ్యప్ప సేవాసమితి నూతన కార్యవర్గాన్ని శనివారంనాడు ఎన్నుకున్నారు. స్థానిక అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా రాజశేఖర్ కులకర్ణి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పులుగు గోపాల్‌రావు, కోశాధికారిగా బంధం కిషోర్‌లు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా జహంగీర్‌రెడ్డి, రుద్రారం మాణయ్య, ఉపాధ్యక్షులుగా అల్లె శ్రీకాంత్, గాజుల నవీన్, శ్యామ్‌ప్రసాద్, చిట్టిబాబు, సాంర శ్రీధర్, కార్యదర్శులుగా రంగంపేట రాజు, అనంతరాజు, సందీప్ గౌడ్, ఆకుల సాయి, దత్తు, తదతరులు ఎన్నికైనారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరిస్తాం!



వివిధ పార్టీల ప్రతినిధుల సమావేశం

జోగిపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

స్థానికసంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందు అన్నివిధాలుగా సహాయసహకారాలు అందిస్తామని వివిధపార్టీలకుచెందిన నాయకులు హామీ ఇచ్చారు. శనివారం అందోలు మండలపరిషత్ కార్యాలయంలో మండలంలోని పలుపార్టీలకుచెందిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో త్వరలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల విషయమై చర్చించారు. పలు సమస్యలపై వారు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడివో రాజేశ్, ఎంపివో సోమనారాయణ, అందోలు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివరాజ్, టిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, బిఎస్పీ మండల ఉపాధ్యక్షులు పద్మారావు, బిజెపి జిల్లా మెంబర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

వరదబాధితులకు బియ్యం, నగదు పంపిణీ

రామాయంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు నీటమునిగిన కుటుంబాలను ఆదుకునేందుకు వెంకుగారి రాజిరెడ్డి ముందుకొచ్చారు. మండల పరిధిలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో పోసానికుంట తెగిపోవడంతో ఇళ్లలోకిచేరిన నీటివల్ల, నిత్యావసర వస్తువులు, బియ్యం తడిసిపోయి తీవ్ర ఇబ్బందులుపడ్డ బాధితులకు ఆయన తరపున శుక్రవారం తన వంతు సాయంగా బియ్యం, నగదును పంపిణీచేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ. 1,000 నగదును అందజేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా కోశాధికారి పూడెం దేవరాజ్, రామాయంపేట మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, జర్నలిస్టులు బల్ల యాదగిరి, రామచంద్రరెడ్డి, సర్దార్‌సింగ్, సురేష్‌తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

-వెల్దుర్తిలో రైతులకు తప్పని తిప్పలు...

వెల్దుర్తి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రైతులు యూరియాకోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలకేంద్రమైన వెల్దుర్తిలో జిల్లా సహకారసంఘం ఆధ్వర్యంలో యూరియా లారీరావడంతో రైతులు ఒకేసారి లైన్‌లో నిలబడటం వల్ల ఒక్కొక్కరికి ఒక్కొక్క సంచి యూరియా మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉదయంనుండి వేచి చూస్తున్నప్పటికీ ఎకరాకు సరిపడా యూరియాను అందివ్వడంలో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆరుగాలం కష్టపడే రైతులను ప్రభుత్వం ఇన్ని తిప్పలుపెడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. ఎరువులకోసం పడిగాపులుకాస్తూ లైన్లోనిలబడి ఉన్నప్పటికీ యూరియా దొరకకపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులకు కావలసిన యూరియాను సకాలంలో అందించాలని రైతులు కోరుతున్నారు.

జిల్లా అధ్యక్షుడి సమక్షంలో భారీగా బిజెపిలో చేరికలు

నర్సాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధపార్టీలకు చెందినవారు బిజెపిలో చేరడం జరిగింది. ఆ మేరకు మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ సమక్షంలో శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు చైతన్యపురి కాలనీకి చెందిన పలువురు నాయకులు, మహిళలు భారీగా బిజెపిపార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ చేతులమీదుగా బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చైతన్యపురి కాలనీకి చెందిన టిఆర్ఎస్ నాయకురాలు రాణి ఆధ్వర్యంలో సుమారు 100మంది కాలనీవాసులు బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ సమక్షంలో బిజెపిపార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి సంఘసాని సురేష్, రాష్ట్ర నాయకులు పాపగారి రమేష్‌గౌడ్, మెదక్‌జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, నాగరాజు, జిల్లా కార్యదర్శి బాలరాజు, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములునాయక్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, మండల్ బిజెపి పార్టీ అధ్యక్షులు నీలి నాగేష్, నర్సాపూర్ పట్టణ ప్రధానకార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రామ్‌రెడ్డి, నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్‌గౌడ్, నర్సాపూర్ పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బబ్బురి కృష్ణ, బిజెవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్, బిజెవైఎం మండల్ అధ్యక్షుడు రాజేష్, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, బిజెపి నాయకులు ఈశ్వర్, బిజెవ

ఖాళీ బిందెలతో రోడ్డుపై ఆందోళన చేస్తున్న మహిళలు

తాగునీటి కట కట...రోడ్డెక్కిన మహిళలు

తక్షణమే సమస్యను పరిష్కరించిన ఎంపిడివో శ్రీనివాస్

చేర్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామ ప్రజలు వారం రోజులుగా మంచినీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీళ్లతో పాటు గ్రామ పరిధిలో ఉన్నా బావి నీరు అందకపోవడంతో పలుమార్లు ఇన్‌చార్జీ పంచాయతి కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఖాళీబిందెలతో రోడ్డుపై ఆందోళన చేపట్టారు. పంచాయతి కార్యదర్శి గ్రామంలోని సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఏదైన అడిగితే సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. దీంతో శుక్రవారం గ్రామంలోని రోడ్డుపై ఆందోళన చేసి ఎంపిడీవో శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎంపిడీవో తక్షణమే మరమ్మతులు చేయించి మంచి నీటి ఎద్దటిని తీర్చాడు. అలాగే ఇన్‌చార్జీగా కొనసాగుతున్న ప్రస్తుత పంచాయతి కార్యదర్శిని వెంటనే తొలగించి పర్మినెంట్ కార్యదర్శిని నియమించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

బిఆర్ఎస్ యువజన విభాగం మండల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రామచంద్ర పర్షరామ్

పర్షరామ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

బెజ్జంకి, ఆగస్టు 30, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన రామంచ పర్షరాంను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన నియామకం పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింద శ్రీనివాస్‌గుప్తా, పాక్స్ చైర్మన్ బండి రమేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల శేఖర్‌బాబు, బిగుల్ల మోహన్, తిరుపతి, గజ్జెల రాజు, పొట్లపల్లి శివకృష్ణ,లింగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా ఇవ్వలేని పాలకులు రాజీనామా చేయాలి

అఖిలపక్ష నాయకులు రవీందర్‌గౌడ్, మల్లిఖార్జునరెడ్డి

రైతులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకుల దృశ్యం

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త : రైతులకు కావాల్సిన యూరియా అందించలేని కరీంనగర్ ఎంపి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌తోపాటు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకులు బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఉదయమే రైతులు పొలాల వద్దకు వెళ్లకుండా యూరియా వస్తుందనే ఆశతో వ్యవసాయ సహకార సంఘం దుఖాణాల ముందు చెప్పులు లైన్లో పెట్టి వేచి ఉండగా రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నియోజకవర్గానికి కేంద్ర సహాయ మంత్రితో పాటు రాష్ట్ర మంత్రి ప్రాతినిత్యం వహిస్తున్నా రైతుల బాదలు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆస్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, బిఎస్పి నాయకులు ఎనగందుల శంకర్, మేకల వికాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గణనాథునికి పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్

గజ్వేల్ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20వవార్డు వినాయకనగర్‌లో ఏర్పాటుచేసిన మట్టి గణనాథున్ని శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతిని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించడం అభినందనీయమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే 18వ వార్డులోని వెంకటేశ్వరాలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథునికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, నేతి శ్రీలత సంతోష్, మాజీ వైస్ ఎంపిపి అత్తెల్లి లక్ష్మయ్య, దొంతుల సత్యనారాయణ, ఉప్పల కృష్ణమూర్తి, అల్లాడి శ్రీనివాస్, కాశీనాథ్, అత్తెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి పవన్, మల్యాల వెంకటేశం, మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వెంకట్రావు, బాపురావులను కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త : ఎస్టీ జాబితా నుంచి బంజారా, లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు తెల్లం వెంకటరావు, సోయం బాపురావులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ నుండి వెంటనే బహిష్కరించాలని బంజారా, లంబాడీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటాలకు చెప్పుల దండలువేసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొదట పోరాటాలు చేసింది గిరిజనులే అని మర్చిపోవద్దని, గిరిజన, బంజారాలకు దేశాన్ని పాలించిన చరిత్ర ఉందన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో బంజారాల పోరాట ఫలితంగానే వారిని 1976లో ఎస్టీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమంలో గిరిజన నాయకులు మాలోతు భీలునాయక్, భూక్య శ్రీనివాస్, లక్ష్మణ్‌నాయక్, కిషన్‌నాయక్, కైలు,రాములు, తిరుపతి, సరోజన,మోహన్‌నాయక్, అనీల్ నాయక్, రైనా నాయక్, జవహార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన నాయకులు

ప్రధాని తల్లిపై రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ముదిరాజ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధాని మోడీ తల్లిపై పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ మండిపడ్డారు. రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బైరి శంకర్‌ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ తల్లిపై రాహుల్‌గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మోడీ తల్లి పేద కుటుంబంలో జీవితం గడిపినప్పటికీ పిల్లలను మాత్రం విలువలతో పెంచారని పేర్కొన్నారు. మోడీ తల్లి నేర్పిన విలువలు, న్యాయబద్ధమైన జీవన విధానంతోనే ప్రధాని స్థాయికి ఎదగగలిగారని తెలిపారు. ఆదర్శనీయమైన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజలు సహించరని వెంటనే రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ దేశ సంస్కృతిని నాశనం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం, కెమ్మసారం సంతోష్‌కుమార్, బొడ్డు సునీల్, పిట్ల నరేష్, చెంది సత్యనారాయణ, గందె సంతోష్, బోగి శ్రీనివాస్, కనకరాజు, పవన్, ఎల్లాగౌడ్, శ్రీకాంత్, మహేందర్‌రావు, యాదగిరి పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

పదవీ విరమణ పొందిన పోలీసులను సన్మానించిన సిపి అనురాధ

శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

-జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ

గజ్వేల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త): పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తున్న వారు పదవీ విరమణ పొందగా వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిపి అనురాధ మాట్లాడుతూ గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న యాదగిరిరెడ్డి, సిఎస్‌బి ఏఎస్ఐ హన్మంతరెడ్డి, గజ్వేల్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావులు పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం వారికి రిటైర్మెంట్ బెన్ఫిట్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి

నారాయణఖేడ్, ఆగస్టు 30 ప్రభాతవార్త : జిల్లావ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ కాలేజ్ హాస్టల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏడు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. పూటగడవని స్థితిలో కార్మికులు పనిచేస్తుంటే వారి కనీస వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని, వారికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు, రక్షణ కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గుర్తింపు కార్డులు సిబ్బంది యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యూరియా కష్టాలు... పొద్దంతా పడిగాపులు

చిన్నశంకరంపేటలో యూరియా కోసం క్యూలైన్లో నిల్చోన్న రైతులు

చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త: కురుస్తున్న భారీ వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు యూరియా బస్తాలు పరీక్షలు పెడుతున్నాయి. సహకార సంఘాల్లో రైతులకు సరిపోయేన్ని బస్తాలు ఇవ్వక పోవడంతో పొద్దంతా సాగు పనులు వదులుకొని సహకార సంఘాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. చివరికి యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఊరిలో యూరియా దొరుకుతుందో అని తెలువగానే రైతులు పరుగున అక్కడికి చేరుకొని క్యూలైన్లో నిల్చోంటున్నారు. చిన్నశంకరంపేటలోని అగ్రో రైతు సేవా కేంద్రానికి యూరియా నిలువలు వచ్చాయని తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున మెదక్-చేగుంట రహదారిపై క్యూ కట్టారు. పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా అందించారు.

పాఠశాలలో విగ్రహాల ప్రతిష్టాపనకు భూమి పూజ

చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త: మండల పరిధి సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 2003-04 పదవ సంవత్సరం పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సరస్వతి, గౌతమ బుద్దుని విగ్రహా ఏర్పాటుకు శనివారం భూమి పూజ నిర్వహించారు. పాఠశాలకు తమవంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిద్దిరాములు, అక్బర్, కృష్ణలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, పవన్ కుమార్, నాగరాజ్ పాల్గొన్నారు.

సూరారంలో జడ్పీ పాఠశాలలో విగ్రహాల ప్రతిష్టాపనకు భూమి పూజ చేస్తున్న దృశ్యం



సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

కోహెడ, ఆగస్టు 30,ప్రభాతవార్త : మున్నూరుకాపులు ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్ అన్నారు. మండల పరిధిలోని శనిగరంలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వాన్ని కర్ర శ్రీహరి పటేల్‌కి అందించి మున్నూరుకాపు సభ్యత్వాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా కాపులను చైతన్యం పరచాలన్నారు. మారుమూల గ్రామాలలోనూ మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి ముందుకు సాగాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్ పటేల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ పటేల్, చేకూరి తిరుపతిపటేల్ పాల్గొన్నారు.

బాధితులను ఆదుకుంటాం : డిఎల్‌పివో



అంబాజీపేట పంచాయతీకార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీవో

చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త: వర్షాలు కురిసి నష్టపోయిన రైతులను, ఇండ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తామని డీఎల్పీవో సురేష్ బాబు తెలిపారు. శనివారం మండల పరిధి అంబాజీపేటలోని పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఉన్న వారు ఆదివారం లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తుది జాబితాను సెప్టెంబరు 2న ప్రచురిస్తామన్నారు. గ్రామంలో పారిశుద్యం లోపించకుండా చూసుకోవాలని, మురికి కాలువను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన అవసరం : ఎస్ఐ

చిన్నశంకరంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త: చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తహసీల్దార్ మాలతి, ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. శనివారం మండల పరిది చందాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఒకరికి ఒకరు కలిసికట్టుగా ఉంటూ జీవనం సాగించాలని, గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను పట్టించుకోవ ద్దన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినయ్‌కుమార్, గ్రామ ప్రత్యేకాధికారి ఏలియ, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

చందాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రధాని మోడీకి కాంగ్రెస్‌అగ్రనాయకుడు రాహుల్ గాంధీ క్షమాపణచెప్పాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీహార్ రాష్ట్రంలో ఓటర్ అధికార్‌యాత్రలో ప్రధాని మోడీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఎదుటే దూషణలు చేశారని ఆరోపించారు.ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బిజెపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా పేద కుటుంబానికి చెందిన తల్లి కుమారుడు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ నాయకులు చూస్తూ జీర్ణించుకోలేకపోతున్నారన్నారని మండిపడ్డారు. రాజకీయంలో విమర్శలు, ప్రతివిమర్శలు ఉండాలి తప్ప ఇలా తల్లిదండ్రులపై దూషణలు చేయడం దారుణమన్నారు. దేశంలో అత్యుతన్నత స్థాయిలో ఉన్న ప్రధానిపై అమర్యాదగా మాట్లాడడం అంటే వారి తల్లిని వారే విమర్శించుకున్నట్లు అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీ జరిగిందని నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు గెలిచింది కూడా ఓట్లు చోరీ చేసేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, సీనియర్ నాయకులు నాగార్జున్, దీపికా, రాంప్రసాద్, రాజేందర్‌చారీ, సాయిరాం, లక్ష్మయ్య, బానోతు అనిల్ నాయక్, రైనానాయక్, దేవేందర్‌రెడ్డి, సమ్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధంచేసే ప్రయత్నం చేస్తున్న బిజెపి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

పోలీసు ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

బెజ్జంకి, ఆగస్టు 30, ప్రభాతవార్త : జిల్లా కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీసు యాక్టు అమలలో ఉన్నందున పోలీసు అధికారుల అనుమతులు లేకుండా సభలు సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదని ఎవరైనా ఆంక్షలు ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.సౌజన్య అన్నారు. ప్రజల రక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు, ప్రజా సంఘాలు సహకరించాలన్నారు.

ధూళిమిట్ట ఉన్నత పాఠశాలలో బోధనోపకరణాల మేళ

ధూళిమిట్ట, ఆగస్టు 30, ప్రభాతవార్త : విద్యార్థులకు సులభతర బోధన చేయడంతో బోధనోపకణాలు ఎంతగానో దోహదం చేస్తాయని మండల విద్యాధికారి మీనాంజనేయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, మద్దూరు మండల ఎంఈవో వరదరాజులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనోపకరణాల మేళను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంగు రంగులతో అట్టముక్కలతో బోధనను సులువు చేసేందుకు విద్యార్థులకు అభ్యాసనం పట్ల ఆసక్తిని పెంచేందుకు వివిధరకాల టిఎల్ఎంలను తయారుచేసి బోధించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మంచిదన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేఖ, జాలపల్లి ప్రధానోపాధ్యాయులు హేమచంద్ర, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపాదికన కామర్స్ సబ్జెక్టు బోదించుటకు అధ్యాపకుడి నియామకానికి అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో అర్హులైన అభ్యర్థులు కనీసం 55శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి నెట్, సెట్, పిహెచ్‌డిలలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని నెట్, సెట్, పిహెచ్‌డిలు చేయని అభ్యర్థులకు డిగ్రీలో విద్యాబోదన అనుభవం ఉండేవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెబరు 1వ తేదీన 10 గంటల వరకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూ, డెమోకు ఒరిజినల్ దృవపత్రాలతో హాజరుకావాలన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం...

చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో ఇటీవల తండ్రి రాజిరెడ్డి, కొడుకు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే.సిద్దిపేట ప్రశాంత్‌నగర్‌కు చెందిన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరుడి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శనివారం బాధిత కటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాల్‌రెడ్డి, మారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, రాజలింగారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి కిరణ్‌రెడ్డి, రాజిరెడ్డి, చంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే సర్కారు లక్ష్యం : ఎంపిడివో

కూరగాయల మొక్కలను నాటుతున్న దృశ్యం

చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త : పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిడివో జనార్దన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిసి హాస్టల్, ఎస్సీ హాస్టల్ ఆవరణలో మునగా, కరివేపాకు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడడం ఎంత ముఖ్యమో సంరక్షించడం అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపివో సోమిరెడ్డి, ఈజీఎస్ ఈసీ రమేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : వనజ

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దిశా కమిటీ సభ్యురాలు వనజ

చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని రామంచ దాసరివాడలో శనివారం దిశా కమిటీ సభ్యురాలు తిప్పని వనజ, బిజెపి మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు పరశురాములు, భాస్కర్, రమేష్ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. దాసరివాడలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్, మంచినీటి సమస్యతో పాటు ఆర్టీసి బస్సు అపడం లేదని దిశా కమిటి సభ్యురాలు వనజ దృష్టికి తీసుకువచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

విఘ్నేశుడికి విశేష పూజలు

చిన్నశంకరంపేట, ఆగస్టు 30,ప్రభాతవార్త: వినాయక నవరాత్రులలో భాగంగా మండల వ్యాప్తంగా బొజ్జ గణపయ్యకు భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. మండల సముదాయాల ముందు గల జర్నలిస్టు కాలనిలో రాఘవేంద్ర యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మాజీ పట్టణ సర్పంచి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

చిన్నకోడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త : మండలపరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతాంజలి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిక్కుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సర్కారు పార్టీలకు అతీతంగా గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధ

40వ వసంతంలోకి అశోక్‌నగర్ విఘ్నేశ్వరుడు

–నిత్యం ఓ అవతారంలో భక్తులకు దర్శనం

రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రామచంద్రాపురంలోని అశోక్‌నగర్‌లోని శ్రీవరసిద్ధివినాయక దేవాలయంలో గణేష్‌నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది 40వ వసంతంలోకి చేరుకున్నాయి. 40వ వసంతోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. నవరాత్రి మూడవ రోజులో భాగంగా శనివారం స్వామివారిని శ్రీమహావిష్ణువు దశావతారంలో ఒకటైన వహరావతారం రూపంలో అలంక రించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

జ్యోతి విద్యాలయంలో నేషనల్ గ్రూప్‌సాంగ్ పోటీలు

–ప్రతిభచాటిన వారికి బహుమతులు అందచేసిన కార్పొరేటర్

బహుమతులు అందచేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గలోని భెల్ టౌన్‌షిప్‌లోని జ్యోతి విద్యాలయం హైస్కూల్‌లో శనివారం భారతివికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నేషనల్ గ్రూప్ సాంగ్ పోటీలను నిర్వహించారు. సాంగ్ పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి బహుమతులను అందచేశారు.

–విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కార్పొరేటర్ సింధూ...

భారతీనగర్ డివిజన్‌లోని ఆయాకాలనీల్లో (ఎల్ఐజి కమ్యూనిటీ హాల్, నాగరాజు, ఎల్ఐజి విద్యుత్‌నగర్, ఓల్డ్ ఎంఐజి కాలనీ, ఎల్లమ్మ గుడి, సంకల్ప గ్రౌండ్, నేతాజీ హాల్, వివేకానంద గ్రౌండ్, సొసైటీ వర్కర్స్ ఏరియాల్లో) నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిష్ఠించుకున్న ఏకదంతులను కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తెలంగాణ క్రీడాభారతి అధ్యక్షులు సతీష్‌గౌడ్, వ్యాపారవేత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శనైశ్చరుడికి న్యాయమూర్తి తైలాభిషేకం

ఝరాసంగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామ శివారులోని సప్తగిరి శనిఘాట్‌లో కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న శనైశ్చరుడిని శనివారం జహీరాబాద్ కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి కవితాదేవి దర్శించుకుని స్వామి వారికి నల్లవస్త్రంకప్పి తైలాభిషేకంచేశారు. ఆలయానికిచేరుకున్న న్యాయ మూర్తిని ఆలయ నిర్వాహకులు సాదరంగా స్వాగతంపలికి శాలువాతో సత్కరించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా సహకరించాలి

–రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక అధికారి

నాయకులతో సమావేశం అయిన మండల ప్రత్యేక అధికారి రఘుబాబు

మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రానున్న స్థానికసంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా ఆయా రాజకీయపార్టీల నాయకులు తమవంతు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి రఘుబాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాపై ఆయా రాజకీయ పార్టీల నాయకులతో మండల ప్రత్యేక అధికారి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి రఘుబాబు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారంలేకుండా నాయకులు తమవంతు కృషిసల్పాలన్నారు. కార్య క్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్, ఆయా పార్టీల నాయకులు రాఘవాచారి జోషి, గంపల సిద్దారెడ్డి, సాయిలు, మోహన్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, సిహెచ్ సతీష్, అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

–తహసీల్దార్ విష్ణుసాగర్

పుల్‌కుర్తిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మనూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ విష్ణుసాగర్ అన్నారు. శనివారం మండలపరిధిలోని పుల్‌కుర్తిలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ విష్ణుసాగర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనన్నారు. ఒకరు చేసే పనులకు మరొకరు సహకరించుకుంటూ పోతే సమాజం అభివృద్ధిచెందడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మైనుద్దీన్, పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి

–ఎంపిడిఓ మహేశ్వరరావు

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ

నాగల్‌గిద్ద, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రానున్న స్థానికసంస్థల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా తమవంతు సహకరించాలని ఆయా రాజకీయపార్టీ నాయకులు ఎంపిడిఓ మహేశ్వరరావు సూచించారు. శనివారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయారాజకీయపార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ఆయాపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణ మనందరి బాధ్యత

–చిన్నారుల సంరక్షణ కొరకే పిఓసిఎస్‌ఓ చట్టం

–జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలితకుమారి

సమావేశంలో పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలితకుమారి

నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

బాలల రక్షణ మనందరి బాధ్యత అని, చిన్నారుల సంరక్షణకొరకే పిఓసిఎస్‌ఓ చట్టం 2012లో అమలు చేశారని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి అన్నారు. జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నారాయణఖేడ్ డివిజన్‌లోని నిజాంపేట్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం బేటీ బచావో – బేటీ పడావో అవగాహన కార్యక్రమం, జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించగా, విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా నషాముక్తభారత్ ప్రతిజ్ఞ చేయడంతోపాటు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భముగా జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పిఓసిఎస్‌ఓ చట్టం 2012 గురించి అవగాహన పెంపొందించుకోవాలని, అధికారులు సూచించారు. బాలికలసంరక్షణ, విద్యా ప్రాముఖ్యత, పోక్సో చట్టం గురించి వివరించారు. మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను కొనియాడారు. విద్యార్థులు క్రీడలలో రాణించేలా క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించి ఆరోగ్యాన్ని కాపాడుతాయని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ వంటి మహా క్రీడాకారుల జీవితాలనుంచి ప్రేరణపొందాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా నారాయణఖేడ్ డిఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం ఆయన ప్రత్యేకశ్రద్ధతో హాకీలో గోల్డ్‌మెడల్ సాధించారని గుర్తుచేశారు. శ్రద్ధ, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. షీటీమ్ అవసరాన్ని వివరించి, యువత డ్రగ్స్‌బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, వ్యాపారం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, మహిళా సాధికారత కేంద్ర సమన్వయకర్త పల్లవి, ప్రాజెక్టు సిడిపిఓ సుజాత, ఎసిడిపిఓ సుశీల, మండల డిప్యూటీ తహసీల్దార్, ఎంపిడివో, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అకాల వర్షం...అతలాకుతలం..

–పంటలు నీటమునిగి పాడైపోయిన పరిస్థితి

..రైతులకు తీవ్ర నష్టం పంట నష్టపరిహారం కోసం ఎదురుచూపు

నష్టపోయిన వరిపంట దృశ్యం

నారాయణఖేడ్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన అకాలవర్షాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. భారీవర్షాల కారణంగా పొలాలు నీటమునిగిపోయి, కష్టార్జితధనంతో వేసుకున్న పంటలు దెబ్బతిన్నాయి. మండలపరిధిలో పంచగామ, పైడిపల్లి, రుద్రారం, సత్యగాజగన్నాథ్‌పూర్‌తోపాటు అనేకగ్రామాల్లో అకాలవర్షంతో పంటలు తీవ్రనష్టంచెందాయి. ఈసందర్భంగా వివిధగ్రామాల్లో ప్రభాతవార్త పలకరించగా రైతు వల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒకే పంటపైనే జీవనం ఆధారపడి ఉంది. కాని వర్షాలు ముంచెత్తడంతో పత్తి, కందులు, పెసర్లు నాశనం అయ్యాయి. ఇప్పుడు అప్పులు ఎలాతీర్చుకోవాలో తెలియడం లేదు. ప్రభుత్వం వెంటనే సహాయంచేయాలి అని కన్నీటి పర్యంతం అయ్యారు. మండలంలో పత్తి, కందులు, పెసర్లు ప్రధానంగా పండించే పంటలు. అయితే అధికవర్షాల కారణంగా ఎక్కువశాతం పంటలు దెబ్బతిన డంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాన్ని వేడుకుంటున్న రైతులు ప్రస్తుతం తమ పంట నష్టాన్ని అధికార యంత్రాంగం అంచనా వేసి, తక్షణం నష్టపరిహారం అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మండలంలోని సమస్యలను పరిష్కరించాలి

–తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

సిర్గాపూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ శనివారం బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌పాటిల్ ఆధ్వర్యంలో పార్టీనాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌పాటిల్ మాట్లాడుతూ గత 5 రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన భారీవర్షాలకు గ్రామాల్లోని రోడ్లు తెగిపోయాయని, మురుగు కాల్వలు చెత్తతో నిండుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. గిరిజన తండాలకు వెళ్లే వాగులపై వంతెనలు లేక ప్రయాణం ప్రమాదకంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. భారీవర్షాలకు నీటిపాలైన పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వినతి చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్, మాజీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు యాదగిరి నాయకులు అంబదాస్, విఠల్‌సాగర్, పంరి, బలిరాం, గోపాల్‌రెడ్డి, అశోక్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎలకుర్తిలో పౌరహక్కులపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

టేక్మాల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని టేక్మాల్ గిర్దావరి (ఆర్ఐ) సాయిశ్రీకాంత్, టేక్మాల్ యస్ఐ రాజేష్‌లు అన్నారు. మండల పరిధిలోని ఎలకుర్తి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగంకలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వరిపంటలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలి

–టేక్మాల్ వ్యవసాయాధికారి రాంప్రసాద్

అచ్చన్నపల్లిలో వరిపంటను పరిశీలిస్తున్న దృశ్యం

టేక్మాల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

టేక్మాల్ మండలంలోని అచ్చన్నపల్లి గ్రామంలో వరిపంటను శనివారం వ్యవసాయాధికారి రాంప్రసాద్ పరిశీలించి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున వరిపంటల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న అధికవర్షాల కారణంగా పంట పొలాలో అధిక నీరు చేరడం ద్వారా వేర్లు నలుపు రంగులోకి మారి కుళ్ళిపోయి పంట ఎరుపురంగులోకి మారుతుంది. కావున పంటలలో నీరు నిలవకుండా జాగ్రత పడాలన్నారు. పంటల్లో అధిక దిగుబడులు రావాలంటే రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని, వ్యవసాయాధికారుల సూచనలతో మందులను వాడాలన్నారు. రైతులు పంట నష్టంజరగకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు.

భక్తుల పూజలందుకుంటున్న వినాయకుడు

ఝరాసంగం, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఝరాసంగంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొలువుదీరి భక్తులతో లంబోదరుడు నిత్యపూజలందుకుంటున్నాడు. మండపాల వద్ద భక్తిపాటలు ఆలపిస్తుండటంతో గ్రామం విఘ్నేశ్వరుడి పాటలతో మారుమ్రోగుతున్నాయి. మండలకేంద్రమైన ఝరాసంగంలో గణపతి మండపాలకు చేరుకుని వినాయకుడిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో దాత ఉమేష్, వైద్య బాల గణేశ్ కమిటీ సభ్యులు వరుణ్, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

జడ్పిహెచ్ఎస్‌లో మరుగుదొడ్డి తాళం తొలగింపు

–బిల్లు చెల్లింపుకు కలెక్టర్ జి.ప్రావీణ్య చొరవ

చౌటకూరు జడ్పిహెచ్ఎస్‌లో మరుగుదొడ్డికి తాళం తొలగిస్తున్న దృశ్యం

చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడేళ్ల క్రితం నిర్మించిన మరుగుదొడ్డికి వేసిన తాళం శనివారం తొలగించారు. 2022లో గ్రామ సర్పంచ్ కొల్కూరి వీరమణి మొగులయ్య ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 12 లక్షల రూపాయలతో మూత్ర శాలలు, మరగుదొడ్లను నిర్మించారు. చేపట్టిన పనులకు అధికారులు కేవలం 5 లక్షల రూపాయలు చెల్లించి చేతులు దులుపుకోవడంతో ఆగ్రహించిన సర్పంచ్ నిర్మించిన మరుగుదొడ్డి, మూత్ర శాలలను వినియోగించుకోకుండా తాళం వేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.ప్రావీణ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయగా మరుగుదొడ్డికి తాళం వేసిన విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. వడ్డీకి అప్పులుచేసి మరుగుదొడ్డిని, మూత్రశాలలను నిర్మించానని, బిల్లులు అందక అవస్థలు పడుతున్నట్లు మాజీ సర్పంచ్ వీరమణి మొగులయ్య కలెక్టర్‌తో మొరపెట్టుకోవడంతో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ శంకర్, పిఆర్ ఎఈఈ శిశికుమార్‌లను ఆదేశించడంతో మరుగుదొడ్డికి వేసిన తాళం తీసేందుకు మాజీ సర్పంచ్ సమ్మతించారు. మరుగుదొడ్డిని వినియోగంలోకి తెచ్చిన కలెక్టర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా 161వ జాతీయ రహదారిపై హైమాస్ లైట్లను ఏర్పాటు చేసేందుకు ఎంపిడిఓ శంకర్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, కారోబార్ జాఫర్‌లు శనివారం స్థలాన్ని పరిశీలించారు.

బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

–మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మునిపల్లి,ఆగస్టు 30, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ హాయంలోనే అభివృద్ధి జరిగిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. శనివారం మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి శివారులో ఏర్పాటు చేసన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మంజూరుచేసిన పనులకు కొత్త జిఓలతో ఎస్టిమేషన్ తయారుచేసి పనులను ప్రారంభిస్తున్నారన్నారు. గ్రామాలలో కరెంటు సక్రమంగా వుండటంలేదని, రైతుబంధు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయలే దన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ ప్రధానకార్యదర్శి మంతూరి శశికుమార్, మాజీ ఎంపిపి చంద్రయ్య, గడ్డం బాస్కర్, శివశంకర్, శ్రీనివాస్, కర్చల రమేష్, ఎడ్ల శంకర్, వెంకటేశం, మౌలానా, శేఖర్ తదితరులు వున్నారు.

ఓటర్ జాబితాపై సమీక్ష

–ఎంపిడివో ఉమాదేవి

ఓటర్ జాబితాపై పార్టీల నాయకులు సమావేశమైన దృశ్యం

గుమ్మడిదల, ఆగస్టు 30, ప్రభాతవార్త:

గుమ్మడిదలమండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఉమాదేవి నిర్వహించిన ఓటర్‌జాబితా సమీక్షపై వివిధపార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలలోని ఓటర్‌జాబితాను వారిముందు ఉంచగా గ్రామాల వారీగా ఓటర్ జాబితా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఓటరు జాబితాను ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయంలో ప్రజల సందర్శన నిమిత్తం శనివారం మూడోవరోజుకు చేరుకోగా ఎంపిడివో కార్యాలయంలో వివిధ పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. వారి అభ్యంతరాలను ఎంపిడివో ఉమాదేవి స్వీకరించారు. గుమ్మడిదల మండలంలో 9036 వేల ఓట్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామాలవారీగా అనంతరం 874, కానుకుంట 2923, కొత్తపల్లి 1092, మంబాపూర్ 746, నాగిరెడ్డిగూడెం 401, నల్లవల్లి 1688, రాంరెడ్డిబావి 409, వీరారెడ్డిపల్లి 903, ఓటర్‌లిస్ట్ ఉన్నట్టు అలాగే ఐదు ఎంపిటిసిస్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, బిజెపి కార్యవర్గ సభ్యుడు పలుగు గోవర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్, నరసింహారెడ్డి, ప్రభాకర్, మాజీ ఎంపిటిసి గోవర్ధన్‌గౌడ్, మండల ప్రజాపరిషత్ సిబ్బంది ఈవో పిఆర్‌డి దయాకర్, సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

మాజీమంత్రిని కలిసిన గౌడసంఘం నాయకులు

మాజీమంత్రి చంద్రశేఖర్‌ను కలిసిన గౌడసంఘం నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:

పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వినతిచేస్తూ గౌడసంఘం నాయకులు శనివారం మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, గౌడసంఘం అధ్యక్షులు మాణిక్ ప్రభుగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు మురళికృష్ణగౌడ్, విఠల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రంగయ్యగౌడ్, లక్ష్మయ్య, వాసుగౌడ్, మధుశేఖర్‌గౌడ్, రాజుగౌడ్, అశోక్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నందుగౌడ్, కంది శ్రీనివాస్‌గౌడ్, బక్కయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను ఒకే బూత్‌లో చేర్చండి

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయిన ఎంపిడిఓ శంకర్

పుల్‌కల్/చౌటకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీలో ఒకేకుటుంబానికి చెందిన ఓటర్లను వేరువేరు బూత్‌లలో కాకుండా ఒకేబూత్‌లో ఓటేసేలా చూడాలని పుల్‌కల్, చౌటకూరు మండలాల ఎంపిడిఓలు ఆనందమేరి, కె.శంకర్‌లకు ఆయా రాజకీయపార్టీల నాయకులు సూచించారు. శనివారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ముసాయిదా ఓటర్‌జాబితపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఓటర్‌జాబితాలో మృతిచెందిన వారిపేర్లు ఉంటే తొలగించాలని, కొందరికి రెండేసిపేర్లు నమోదయి ఉన్నవాటిని తొలగించాలన్నారు. ఓటర్లను తొలగించే హక్కు తమకు లేదని, మార్పులు, చేర్పుల సమయంలో తొలగించేందుకు అవకాశం ఉంటుందని ఎంపిడిఓలు ఆనందమేరీ, శంకర్ నాయకులకుసూచించారు. గ్రామస్థాయిలో చేర్పులు చేసే అవకాశం బిఎల్ఓలకు ఉంటుందని, అందుకు బిఎల్‌లోను సంప్రతించాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, చౌకంపల్లి శివకుమార్, బిజెపి అధ్యక్షులు నీరుడి ప్రవీణ్‌కుమార్‌ముదిరాజ్, అమ్మల నవీన్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఓటర్‌లిస్టులో తప్పులను సరిచేయండి

మునిపల్లిలో అఖిలపక్షం సమావేశంలో పాల్గొన్న నాయకులు

మునిపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:

మునిపల్లి ఎంపిడివో కార్యాలయంలో గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్‌బూత్ ఏర్పాట్లపై శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఓటర్‌లిస్టులలో ఉన్నతప్పులను సరిచేయాలని, ఒకకుటుంబం ఓట్లు ఒకే వార్డులో ఉండేవిధంగా వుండాలని సిపిఎం నాయకులు రమేష్‌గౌడ్ సూచించారు. ఇళ్ల వరుసక్రమంలో వార్డులు తయారుచేయాలని, డబుల్ ఓట్లను, మరణించిన ఓటర్లను తొలగించి సరిచేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో కరెంటుసౌకర్యం ఉండేవిధంగా, వికలాంగులను వీల్‌చైర్‌పైన తీసుకెళ్లేవిధంగాచూడాలని అఖిలపక్షంనాయకులు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్‌నాయకులు మంతూరి శశికుమార్, భాస్కర్, బిజెపి నాయకులు ఉపేందర్, ఎంపిడిఓ హరినందన్‌రావు పాల్గొన్నారు.